RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

TELANGANA RISING GLOBAL SUMMIT

నల్లగొండ | epaper.news war.com | శనివారం 4, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :16 | ఎడిటర్: నటవా కృష్ణారావు | పేజీలు : 4 , వెల.2.00



## చెన్నై ప్లేయర్ సంజుపై ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు

ఐపీఎల్ 2026లో భాగంగా ఇవాళ(శుక్రవారం) మరో ఆసక్తికర పోరుకు తెరలేవనుంది. ఈ క్రమంలో భారత వరల్డ్ కప్ 2026 హీరో, చెన్నై ఆటగాడు సంజు శాంసన్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు వర్షం కురిపించారు.



## భారత్‌కు బదులు చైనా.. గమ్యాన్ని మార్చుకున్న ఆయిల్ ట్యాంకర్

ఇరాన్ ముడిచమురుతో భారత్‌కు రావాల్సిన ఒక ఆయిల్ ట్యాంకర్ తాజాగా తన గమ్యాన్ని మార్చుకున్నట్టు షిప్ ట్రాకింగ్ వెబ్‌సైట్ కెప్లెర్ పేర్కొంది. పింగ్ షున్ ట్యాంకర్ భారత్‌లోని వడినార్ నౌకాశ్రయానికి రావాల్సి ఉండగా ప్రస్తుతం నౌక తన గమ్యస్థానం చైనా అని చూపిస్తోందని తెలిపింది.



వార్త 2లో

## గిరిజనులకు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా: ఎమ్మెల్యే హరీశ్ రావు..

గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుంం దని సిద్దిపేట ఎమట్సెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘన తా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మ ద్దూరు మండలం బావోజీ జాతర(లోక్ మసంద్ మహారాజ్ జాతర)కు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.

# టెక్స్‌టైల్ ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్

- అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర
- టెక్స్‌టైల్ కేవలం పరిశ్రమ కాదు.. జీవనాధారం
- టెక్స్‌టైల్స్ రంగంలో తెలంగాణ ముందంజ
- తమ విజన్ 'తెలంగాణ రైజింగ్ 2047'
- ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో



టెక్స్‌టైల్ ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి( అన్నారు. హెచ్ఐసీసీలో ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడుతూ.. టెక్స్‌టైల్స్ రంగ ప్రముఖులందరికీ తెలంగాణ, హైదరాబాద్ స్వాగతం పలుకుతోందన్నారు. అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర భారతదేశానికి ఉందని తెలిపారు. శతాబ్దాలుగా కళలు, సంస్కృతి, సంప్రదాయాలు టెక్స్‌టైల్స్‌ను పరిపూర్ణంగా తీర్చిదిద్దాయని వివరించారు. తెలంగాణ డీఎన్ఏలోనే టెక్స్‌టైల్ ఉందన్నారు. నిజాం కాలంలో ప్రపంచం నలుమూలల నుంచి వ్యాపారులు హైదరాబాద్‌కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారని తెలిపారు.



## పాత పేరు.. కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తా: కల్వకుంట్ల కవిత

తాను స్థాపించ బోయే పార్టీకి పాత పేరు.. కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. తమకు ప్రధాన శత్రువు అధికార కాంగ్రెస్ పార్టీనే అని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో కల్వకుంట్ల కవిత ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తమ పార్టీ ప్రొ. జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే నడుస్తుందన్నారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త ఎవరూ లేరన్నారు.

## హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం..

## డ్రగ్స్ తీసుకుంటూ పట్టుపడిన సాఫ్ట్‌వేర్లు..

మహానగరంలో డ్రగ్స్ వినియోగం మరోసారి కలకలం రేపింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధి కొండాపూర్ 'క్వేక్ అరినా పబ్'పై టాస్క్ ఫోర్స్ ఈగల్ టీమ్, సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. అంతర్జాతీయ డీజే 'బ్లాక్ కాఫీ' ఈవెంట్ సందర్భంగా ప్రత్యేక పార్టీ నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేశారు.



## బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి... త్వరలో కేటీఆర్ సమక్షంలో..!

మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలకు వెళ్లి జీవన్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13న జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఆ రోజు మంచి ముహూర్తం ఉండటంతో గులాబీ కండువా కప్పుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 6న అమెరికా నుంచి తిరిగి వచ్చిన వెంటనే కేటీఆర్.. జీవన్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు సమాచారం.

వార్త 2లో





## కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!: సజ్జనార్

వేసవి సీజన్ ప్రారంభమైందంటే చాలు.. సీజనల్ ఫ్రూట్ మామిడికి ఎనలేని ఆదరణ లభిస్తుంది. పండ్లలో రారాజుగా ప్రసిద్ధి చెందిన మామిడిలో రుచి, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తినివ్వడమే కాకుండా జీర్ణక్రియనూ మెరుగుపరుస్తాయి.

## ఎండల నుంచి రిలీఫ్.. రానున్న మూడు రోజులు వర్షాలు

హైదరాబాద్: మండిపోతున్న ఎండల నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ శుభవార్త అందించింది. రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది. ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షాలు పడతాయని.. రేపు (శనివారం) ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# టెక్స్‌టైల్ ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్

## అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర

## టెక్స్‌టైల్ కేవలం పరిశ్రమ కాదని.. జీవనాధారం

## టెక్స్‌టైల్స్ రంగంలో తెలంగాణ ముందంజ

## తమ విజన్ 'తెలంగాణ రైజింగ్ 2047'

## ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

టెక్స్‌టైల్ ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి( అన్నారు. హెచ్ఐసీసీలో ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడుతూ.. టెక్స్‌టైల్స్ రంగ ప్రముఖులందరికీ తెలంగాణ, హైదరాబాద్ స్వాగతం పలుకుతోందన్నారు. అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర భారతదేశానికి ఉందని తెలిపారు. శతాబ్దాలుగా కళలు, సంస్కృతి, సంప్రదాయాలు టెక్స్‌టైల్స్‌ను పరిపూర్ణంగా తీర్చిదిద్దాయని వివరించారు. తెలంగాణ డీఎన్ఏలోనే టెక్స్‌టైల్ ఉందన్నారు. నిజాం కాలంలో ప్రపంచం నలుమూలల నుంచి వ్యాపారులు హైదరాబాద్‌కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారని తెలిపారు. టెక్స్‌టైల్ కేవలం పరిశ్రమ కాదని.. జీవనాధారమని చెప్పారు. టెక్స్‌టైల్స్ రంగంలో తెలంగాణ ముందంజలో ఉండటానికి చారిత్రక కారణాలు ఉన్నాయని వెల్లడించారు. డీప్‌టెక్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఎనర్జీ ఇలా అనేక రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని సీఎం తెలిపారు. తమ విజన్ 'తెలంగాణ రైజింగ్ 2047' మరోసారి స్పష్టం చేశారు. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేశామన్నారు సీఎం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మారడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలో టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందని తెలిపారు. ఇటీవల నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోలను ఇక్కడ ప్రారంభించిందన్నారు. టాలీవుడ్, బాలీవుడ్ ఇప్పటికే హైదరాబాద్‌ను తమ కేంద్రంగా ఉపయోగిస్తున్నాయని.. ఇప్పుడు హాలీవుడ్ కూడా చేరిందని అన్నారు. చిత్ర పరిశ్రమను తెలంగాణలో ప్రోత్సహిస్తామని వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణే తమ తొలి ప్రాధాన్యం అని సీఎం పేర్కొన్నారు. గ్రీన్ టెక్స్‌టైల్స్ హబ్‌లను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశంలో తెలంగాణలో తయారైన దుస్తులు ధరించేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో భాగస్వాములు కావాలని పెట్టుబడిదారులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# గిరిజనులకు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా: ఎమ్మెల్యే హరీశ్ రావు..

నారాయణపేట జిల్లా: న్యూస్‌వార్ ప్రతినిధి

గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమట?్మల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతర(లోక్ మసంద్ మహారాజ్ జాతర)కు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బడ్జెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు.గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. మా లంబాడీలను దగా చేశారు. సీఎం రేవంత్, ఆయన మనుమడు ఫుట్ బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి కానీ ఎస్టీలకు ఇచ్చేందుకు లేవా?. లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని సీఎం రేవంత్ రెడ్డి వారిని జైలులో పెట్టారు. ఇక్కడ చేసింది చాలదని కేరళకు పోయి గొప్పలు చెబుతున్నారు. ఇంట్లో ఈగల మోత అంటే కేరళపోయి పల్లకీల మోత అన్నట్లు ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో రుణమాఫీ వంద శాతం జరిగిందో రేవంత్ చూపించాలి నేను కొడంగల్ వచ్చినా గ్రామసభల్లో మీ నాయకులను జనం నిలదీస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్యాకేజ్-3లో కొంత పని మాత్రమే మిగిలి ఉంది. త్వరగా ఆ పని పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని చేయల్లేదు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. మీ నిర్లక్ష్యం వల్ల పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగింది' అని అన్నారు.

# చెన్నై ప్లేయర్ సంజుపై ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు

స్పోర్ట్స్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

ఐపీఎల్ 2026లో భాగంగా ఇవాళ(శుక్రవారం) మరో ఆసక్తికర పోరుకు తెరలేవనుంది. ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్( ), పటిష్ఠమైన పంజాబ్ కింగ్స్( జట్లు తలపడనున్నాయి. తొలి మ్యాచ్‌లో ఓడిన సీఎస్కే.. ఈసారి తన హోం గ్రౌండ్ చెపాక్‌లో బోణీ కొట్టాలని పట్టుదలగా ఉంది. ఈ క్రమంలో భారత వరల్డ్ కప్ 2026 హీరో, చెన్నై ఆటగాడు సంజు శాంసన్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు వర్షం కురిపించారు. సంజు శాంసన్ లాగా బీజేపీ నేతలు పని చేయాలని అన్నారు.ఇవాళ(శుక్రవారం) కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత వరల్డ్ కప్ హీరో సంజు శాంసన్ పేరును ప్రస్తావించారు. టీ20 వరల్డ్ కప్ 2026 నాకౌట్‌లో సంజు శాంసన్ చెలరేగి ఆడాడని గుర్తు చేశారు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు అతడిలో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం మరింత బలపడ్డాయని తెలిపారు. జట్టుకు అతని అవసరం ఎక్కువగా ఉన్నప్పుడు, అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచాడని, ఇదే ఒక నిజమైన ఆటగాడి గుర్తింపు అని అన్నారు. ప్రతి క్రీడాకారుడికి ఈ లక్షణాలు ఉండాలని.. అప్పుడే విజయం మన ముంగిటకు వస్తుందని ఆయన తెలిపారు.భారత జట్టుకు అవసరమైనప్పుడల్లా గొప్ప ఆటగాడు రాణిస్తాడని, టీ20 ప్రపంచ కప్2026 సమయంలో సంజు కూడా అలాగే వ్యవహరించడానికి వెల్లడించారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ రోజున కూడా బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటిని చేరుకోవాలని దిశా నిర్దేశం చేశారు. మీ అంకితభావం అత్యంత ముఖ్యమని, విజయం కోసం కష్టపడి పని చేయాలని కోరారు. సంజు తరహాలోనే పనిచేసి, పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. దీంతో సంజుపై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి.

# భారత్‌కు బదులు చైనా.. గమ్యాన్ని మార్చుకున్న ఆయిల్ ట్యాంకర్

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

ఇరాన్ ముడిచమురుతో భారత్‌కు రావాల్సిన ఒక ఆయిల్ ట్యాంకర్ తాజాగా తన గమ్యాన్ని మార్చుకున్నట్టు షిప్ ట్రాకింగ్ వెబ్‌సైట్ కెప్లెర్ పేర్కొంది. పింగ్ షున్ ట్యాంకర్ భారత్‌లోని వడినార్ నౌకాశ్రయానికి రావాల్సి ఉండగా ప్రస్తుతం నౌక తన గమ్యస్థానం చైనా అని చూపిస్తోందని తెలిపింది. నౌకలోని ట్రాన్స్‌పాండర్ ఈ మేరకు సంకేతాలిచ్చిందని పేర్కొంది. చైనాలోని డోగియింగ్‌కు ఆయిల్ ట్యాంకర్ వెళుతున్నట్టు కెప్లెర్ వెల్లడించింది. కెప్లెర్ ప్రకారం, పింగ్ షున్‌లో దాదాపు ఆరు లక్షల బ్యారెళ్ల ముడి చమురు ఉంది. మార్చి 4న ఈ ట్యాంకర్ ఖార్గ్ ద్వీపం నుంచి ముడి చమురుతో బయలుదేరింది. ఏప్రిల్ 4న వడినార్‌కు చేరుకోనున్నట్టు అప్పట్లో తెలిపింది. ఇంతలో నౌక తన గమ్యస్థానాన్ని మార్చుకోవడం వెనకున్న కారణం మాత్రం ఇంకా తెలియరాలేదు. గల్ఫ్ ఉద్రిక్తతలతో ముడి చమురు ధరలు ఆకాశాన్నంటడంతో యూఎస్ ఇటీవల ఇరాన్ ముడి చమురుపై ఆంక్షలను తాత్కాలికంగా ఎత్తివేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 19 వరకూ ఈ సడలింపు ఉంటుందని పేర్కొంది. దీని ప్రకారం, మార్గమధ్యంలో ఉన్న ఇరాన్ ముడిచమురును ఎవరైనా కొనుగోలు చేయొచ్చు.2018లో ఇరాన్ ముడి చమురుపై యూఎస్ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఆ తరువాత కొన్ని దేశాలకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపును ఇచ్చింది. ఆంక్షలకు మునుపు భారత్‌కు రోజుకు సగటున సుమారు 5 లక్షల బ్యారెళ్ల మేర ముడి చమురు దిగుమతి అయ్యేది. 2019 మే నెల తరువాత భారత్‌కు ఇరాన్ ముడి చమురు దిగుమతులు నిలిచిపోయాయి.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం.. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుపడిన సాఫ్ట్‌వేర్లు..

హైదరాబాద్: మహానగరంలో డ్రగ్స్ వినియోగం మరోసారి కలకలం రేపింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధి కొండాపూర్ 'క్వేక్ అరినా పబ్'పై టాస్క్ ఫోర్స్ ఈగల్ టీమ్, సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. అంతర్జాతీయ డీజే 'బ్లాక్ కాఫీ' ఈవెంట్ సందర్భంగా ప్రత్యేక పార్టీ నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేశారు. డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు వచ్చిన ముందస్తు సమాచారం ఆధారంగా ఆరు ప్రత్యేక బృందాలతో సోదాలు చేసినట్లు ఈగల్ టీమ్ అధికారులు తెలిపారు.పార్టీకి హాజరైన 64 మందికి పరీక్షలు నిర్వహించగా.. వారిలో 8 మందికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందన్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు ఈగల్ టీమ్ అధికారులు వెల్లడించారు. దాడుల అనంతరం అందరికీ ఏబాన్(ఊాదీూచీచీ) డ్రగ్ పరీక్ష కిట్లను ఉపయోగించి పరీక్షలు చేసినట్లు తెలిపారు. నిందితుల్లో నలుగురు గంజాయి, బెంజోడియాజెపైన్ వాడినట్లు తేలింది. అలాగే మరో నలుగురు గంజాయి, మెథాంఫేటమిన్ తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో 8 మందిని అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ నిమిత్తం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించినట్లు వెల్లడించారు. వారిపై గచ్చిబౌలి పోలీసులు ఎన్‌డీపీఎస్- 1985 సెక్షన్ 8(సి), 27(ఎ), 27(బి)ల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.డ్రగ్స్ తీసుకున్న వారిలో వ్యాపారస్తులు, సాఫ్ట్‌వేర్లు, కాంట్రాక్టర్లు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

# బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి... త్వరలో కేటీఆర్ సమక్షంలో..!

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలకు వెళ్లి జీవన్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13న జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఆ రోజు మంచి ముహూర్తం ఉండటంతో గులాబీ కండువా కప్పుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 6న అమెరికా నుంచి తిరిగి వచ్చిన వెంటనే కేటీఆర్.. జీవన్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు సమాచారం.జగిత్యాల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు జీవన్ రెడ్డిని పార్టీలోకి తీసుకోవాలని కేటీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి జీవన్ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసిన ఆయన.. నిత్యం జనంలోనే ఉంటూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జగిత్యాల ప్రాంతంలో బలమైన నేతగా ఉన్న జీవన్ రెడ్డి.. గులాబీ పార్టీలో చేరితే స్థానికంగా బీఆర్ఎస్‌కు మంచి ప్రయోజనం కలుగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!: సజ్జనార్

ఇంటర్నెట్ డెస్క్:

వేసవి సీజన్ ప్రారంభమైందంటే చాలు.. సీజనల్ ఫ్రూట్ మామిడికి ఎనలేని ఆదరణ లభిస్తుంది. పండ్లలో రారాజుగా ప్రసిద్ధి చెందిన మామిడిలో రుచి, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తినివ్వడమే కాకుండా జీర్ణక్రియనూ మెరుగుపరుస్తాయి. అయితే.. ఇదే అదనుగా కొందరు వ్యక్తులు కల్తీ మామిడి విక్రయాలకు పాల్పడటం ఆందోళనకు గురిచేసే విషయం. మామిడి పండ్లను రసాయనాలతో(కాల్షియం కార్బైడ్) కృత్రిమంగా పండించి విక్రయిస్తున్న వ్యాపారుల పట్ల జాగ్రత్త అవసరం. ఈ కల్తీ పండ్ల వల్ల ఆరోగ్య సమస్యలు రావడమే కాకుండా క్యాన్సర్ ముప్పు పొంచి ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ విషయమై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా స్పందించారు. వేసవి కాలం రాకతో పండ్లలో రారాజు మామిడి మార్కెట్‌లో సందడి చేస్తోందని సజ్జనార్ అన్నారు. అయితే.. నోరూరించే ఈ ఫలాల మాటున ప్రాణాంతకమైన విషకోరలు దాగున్నాయన్న నిజాన్ని ప్రజల మరవకూడదని హెచ్చరిస్తూ.. 'కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!' అని ఎక్స్ వేదికగా వివరించారు. మార్కెట్లలో ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయించినా, ఆ సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100కి గానీ, హెచ్-ఫాస్ట్ ఫోన్ నంబర్ 8712661212కు కాల్ చేయాలని సూచించారు సజ్జనార్.

# పాత పేరు.. కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తా: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,


తాను స్థాపించ బోయే పార్టీకి పాత పేరు.. కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. తమకు ప్రధాన శత్రువు అధికార కాంగ్రెస్ పార్టీనే అని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో కల్వకుంట్ల కవిత ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తమ పార్టీ ప్రొ. జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే నడుస్తుందన్నారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం



నిద్రావస్థలో ఉందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఖాళీగా ఉందని.. దానిని ఎవరైనా వాడుకోవచ్చునని చెప్పారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేకంగా ఒక టీమ్ పని చేస్తోందన్నారు. పార్టీ ఆవిర్భావం రోజు.. అమరవీరుల స్తూపం వద్దకు వెళ్తామని పేర్కొన్నారు. గుంపు మేస్త్రీ గుంట నక్కలు దోస్తులంటూ సీఎం రేవంత్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై కవిత పరోక్ష విమర్శలు చేశారు.సిద్ధిపేట అసెంబ్లీ నియోజకవర్గం మహిళా రిజర్వేషన్‌గా చేస్తే.. ఆ స్థానం నుంచి ఎన్నికల బరిలో దిగుతానన్నారు. గజ్వేల్ మహిళా రిజర్వేషన్ వచ్చినా పోటీ చేసే అంశాన్ని ఆలోచిస్తానని తెలిపారు. సీఎం రేవంత్.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసి ఆ పార్టీని ఓడించారని.. అలాగే ప్రస్తుతం కేరళలో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీని ఓడిస్తారని వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ అంటున్నారని.. కానీ అసలు సిటీని చంపకుంటే చాలని కవిత చరకలంటించారు.

# అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం ప్రజా విజయం: చంద్రబాబు

అమరావతి: దేశంలో అన్ని పార్టిలది ఒక దారైతే.. వైసిపి మరో దారని, అమరావతి బిల్లుకు వైసిపి మినహా అన్ని పార్టీలు మద్దతిచ్చారని ఏపి సిఎం చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఉండవల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసిపి మాత్రం రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోకుండా వ్యవహరించిందని, వైసిపి నేతలు, ఎపికి, ప్రజలకు ద్రోహం చేశారని, ఎపి నాశనమైనా పర్వాలేదని వైసిపి పట్టుదలతో ముందుకెళ్లిందని విమర్శించారు. అమరావతిని నాశనం చేయాలని వైసిపి చూస్తే.. తాము శాసనం చేశామని అన్నారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం ప్రజా విజయమని కొనియాడారు. అమరావతికి చట్టబద్దత బిల్లు ఆమోదించినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి, అమిత్ షాకు ధన్యవాదాలు తెలియజేశారు.




సైద్ధాంతిక విభేదాలు ఉన్న పార్టీలు కూడా బిల్లు ఆమోదించిందని, రాజధాని లేకుండా ఎపిని విభజించారని, రెండు రాష్ట్రాల ప్రజలకు న్యాయం చేసి విభజన చేయాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. పరిపాలన చేసేందుకు ఎక్కడ కూర్చోవాలో తెలియని పరిస్థితని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ముంపు మండలాలను ఎపిలో విలీనం చేయించానని, తన అనుభవంతో తెలంగాణలోని ఏడు మండలాలను విలీనం చేయించానని చంద్రబాబు అన్నారు. పోలవరం ముంపు మండలాలను ఎపిలో కలిపితేనే ప్రమాణం చేస్తానని చెప్పానని, విజయవాడకు వచ్చినప్పుడు ఇరిగేషన్ ఎస్ఇ కార్యాలయమే తన క్యాంపు ఆఫీసని పేర్కొన్నారు. విడిపోయిన ఎపికి రాజధానిని నిర్మించుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని, దేశ ప్రయోజనాల కోసం అమరావతికి రాజధానిగా ఉండాలని చాలా పార్టీలు ఆలోచించాయని, తెలంగాణకు తాను వ్యతిరేకం కాదని చంద్రబాబు స్పష్టం చేశారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# లంబాడీల జాతర లోక మసంద్

తెలంగాణలోని లంబాడీలు జరుపుకునే అతి పెద్ద జాతరలలో లోక మసంద్ జాతర ముందు వరుసలో ఉంటుంది. నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డిపల్లిలో చైత్ర పౌర్ణమి (ఏప్రిల్) సందర్భంగా జరిగే ఈ జాతరలో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాల్లోని లంబాడీలు, గిరిజనేతరులు లక్షలాదిగా పాల్గొని జాతరను వైభవంగా జరుపుకుంటారు. శ్రీ లోక మసంద్ తిమ్మారెడ్డిపల్లెలోనే పుట్టాడని కొందరు, రాజస్థాన్‌లో పుట్టాడని కొందరు చెప్తుంటారు. ఆయన పదిపన్నెండు సంవత్సరాల వయసులోనే పశువులను మేపుతూ తోటి బాలురకు, లంబాడీ తండావాసులకు పలు మహిమలు ప్రదర్శించి, వారి బాధలు తీర్చి, బోధలు చేసి మహనీయుడయ్యాడని చెప్తారు. అనంతరం ఆయన రాజస్థాన్‌లోని చిత్తోర్‌ఘడ్‌లో పుష్కర కాలం తపస్సు చేసి కాళికా మాతను ప్రసన్నం చేసుకున్నాడట. అనంతరం క్రీ.శ. 1700 ప్రాంతంలో పంజాబ్‌లోని అమృత్సర్‌లో ఉన్న దేవాలయంలో గురుతేజ్ బహదూర్ సింగ్ దగ్గర కొంతకాలం శిష్యరికం చేశాడు. ఆయనను 1708లో మొఘల్ సామ్రాట్ ఉరి తీసిన తరువాత ఆయన వారసుడు గురు గోవింద్ సింగ్ దగ్గర నాందేడ్‌లో 6 సంవత్సరాలు శిష్యరికం చేసి ఏడుగురు మసంద్ (దశవంద అనే ధార్మిక శిస్తును వసూలు చేసే శిష్యుడు) లలో ఒకడిగా గుర్తింపు పొంది పలు విద్యలు నేర్చుకున్నాడు. ఇతర సిక్కులు అసూయతో లోక మసందును చంపే ప్రయత్నం చేయగా గురు గోవింద్ ప్రసాదించిన జల్దీ ఘోడ్ (గుర్రం) ఎక్కి వచ్చి తెలంగాణలోని తిమ్మారెడ్డిపల్లి సమీపపు కోయిల్సాగర్ వాగు సంగమంలో స్నానం చేసి, అక్కడి పరుపు బండ మీద తపస్సు చేశాడట. ఆ పరుపు బండ మీది ఆయన పాదముద్రలు, ఆయన గుర్రపు డెక్కల ముద్రలను భక్తులు ఇప్పటికీ దర్శించుకుంటారు. తెలంగాణ ఎగుమతులకు యుద్ధం సెగ శ్రీ లోక మసంద్ సమీపంలోని మారేడు చెట్టు కింద తపస్సు చేస్తూ, భక్తులకు బోధలు చేసేవారు. మద్యమాంసాల సేవనం వల్ల కుటుంబ జీవితాలు నాశనమవుతాయని, కాబట్టి వాటిని విసర్జించి నైతిక జీవితం గడపాలని, హిందూ మత ధర్మ పరిరక్షణకై కృషి చేయాలని బోధించేవారట. చివరకు జీవసమాధి అయి, కొన్ని గడియల తరువాత చూడగా గులాబీ పూల మధ్య కలశం లాగా గోచరించాడట. దాని మీదే భక్తులు సమాధి మందిరం కట్టారు. దాని స్థానంలో రెండున్నర శతాబ్దాల తరువాత.. యాభై ఏండ్ల కిందట.. 1976లో విశాలమైన ఆలయం నిర్మించారు. పక్కన్నే మాత మందిరం కట్టారు. అప్పట్నుంచి గత అర శతాబ్ద కాలంగా నిరంతరాయంగా చైత్ర పౌర్ణమికి జాతర జరుపుతున్నారు. గురు లోక మసంద్ మహరాజ్ రెండవ అన్న డాకు మహారాజ్ కుమారుడు శ్రీ రాంజీ మహారాజ్ అన్నీ తానై పూజలు, సేవలు చేస్తూ దేవాలయ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారు. తదుపరి రాంజీ మహారాజుకు నిజాం ప్రభుత్వం కాలంలో దేవాలయ నిర్మాణానికి, పూజలు చేసుకోవడానికి సర్వే నెం. 41లో 2 ఎకరాల 38 గుంటల భూమిని మక్తేదార్ అయిన గత్ప రాంచందర్ రావు సనద్ రాసి ఇచ్చారు. తదుపరి రాంజీ మహారాజ్ కుమారులు అయిన 1) గంగు మహరాజ్ (అవివాహితుడు), 2) భద్రు బావాజీ, 3) లచ్చిరాం బావాజీలకు కూడా పూజలు చేసుకోవడానికి, అభివృద్ధి చేసుకోవడానికి మక్తేదారు గత్ప రాంచంద్రరావు అన్ని హక్కులు కల్పిస్తూ మరో సనద్ వాసి ఇచ్చారు. దాంతో భద్రు బావాజీ, ఆయన తమ్ముడు లచ్చిరాం బావాజీ ఎంతో కష్టపడి దేవాలయం, మండపాలు, ధర్మశాలలు, కాళికాదేవి ఆలయం, మండపం మొదలైన పనులు చేశారు. వారి తదనంతరం వారి కుమారులు, వారి వంశస్థులు దేవాలయ పూజలు, వంశపారంపర్య ధర్మకర్తలుగా ఉండి నేటి వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినారు. అగ్రరాజ్యానికి ఆయుధమే ఆహారం యుద్ధమే పెట్టుబడి తదుపరి భద్రు బావాజీ మనుమడు శ్రీరాములు నాయక్ (రాములు మహారాజ్), లచ్చిరాం బావాజీ కొడుకు హన్మ్యా నాయక్ (హన్మంతు మహారాజ్) గారలను ఒ.ఎ. నెం. 29/ 2006, తేది: 15 మే, 2009 ద్వారా దేవాదాయ శాఖ వారు వంశపారంపర్య ధర్మకర్తలుగా నియమించారు. వారు ఇరువురి మరణాంతరం హన్మంతు మహరాజ్ కొడుకులు, వారి తమ్ముడు తుక్యా నాయక్ కొడుకులు, రాములు నాయక్ (రాములు మహారాజ్) కొడుకులు, తమ్ముళ్లు (భాగస్థులు) కీ.శే. కిషన్ నాయక్



కొడుకులు, కీ.శే. హిరాలాల్ కొడుకు, తమ్ముళ్లు ధన్ను నాయక్, దేవులా నాయక్... వీరు దేవాలయ కార్యక్రమాలను నిర్వహిస్తూ వంశపారంపర్య పూజారులుగా, ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు. మరిన్ని కనుగొనండి వార్తల పోర్టల్ స్థానిక ఉత్పత్తులు బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమి రోజులలో జరిగే శ్రీ గురు లోక మసంద్ ప్రభు బ్రహ్మోత్సవాల(జాతర)లో లంబాడీ గిరిజనులు, గిరిజనేతర భక్తులు లక్షల సంఖ్యలో పాల్గొంటారు. స్వామివారి దర్శనం అనంతర మాతకు మొక్కి కోళ్లు, మేకలు కోసుకొని విందు చేసుకుంటారు. ఒక అంచనా ప్రకారం ప్రతి జాతరలో యాభై నుంచి అరవై వేల మేకలను బలిస్తారట. దీన్ని బట్టి భక్తజన సందోహం ఎంత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం (తేరు) మిరుమిట్లుగొలిపే బాణసంచాల పేలుళ్ల మధ్య అంగరంగ వైభవంగా జరుగుతుంది. ప్రత్యేక అలంకరణలతో, బ్యాండ్ మేళతాళాలతో ప్రభు వారి పల్లకిసేవ జరుగుతుంది. కాళికాదేవి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, హోమం (భోగ్ భండార్), కుంకుమార్చన, పల్లకీ సేవ జరుగుతుంది. జాతరలో ఎన్నో అద్భుత దృశ్యాలు, ప్రభు వారి మహిమలు భక్తులకు సాక్షాత్కరిస్తాయనే విశ్వాసం ఉంది. సాంప్రదాయ నృత్యాలు, బంజార ఆట పాటలు, భజనలు భక్తులను తన్మయత్వానికి గురి చేస్తాయి. భక్తులు ప్రభు వారికి పూలమాలలు, ప్రత్యేక వస్త్రాలు (గాది), మహా భోగ్ భండార్ (నైవేద్యాలు), వెండి, బంగారం సమర్పించి తమ మొక్కులు తీర్చుకుంటారు. ఈ జాతర ప్రాధాన్యాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం 1 ఏప్రిల్ 2026 న ఈ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించి అవసరమైన నిధులను విడుదల చేస్తున్నది.

# వేసవిలో పశుసంరక్షన మార్గదర్శకాలు పాటించాలి

### వేడి గాలులకు పశువుల్లో ఆరోగ్య సమస్యలు

### పశుపోషక శాఖ క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచనలు

### పశుసంవర్ధక శాఖ సంచాలకులు దామోదర్ నాయుడు..

**విజయవాడ,**

వేసవికాలంలో సంభవించే ఈదురుగాలులు గ్రీష్మతాపం వడగాలులు వలన పశువుల ఆరోగ్యం క్షీణిస్తుందని ఇది వాటి మరణాలకు దారితీయవచ్చునని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు సూచించారు. అప్పుడు పశువులను కాపాడడానికి పశుసంవర్ధక క్షేత్రస్థాయి సిబ్బంది సూచనలు పశుపోషకులు తూచా తప్పకుండా పాటిస్తే పశువుల్లో వృద్ధి రేట్ పెరిగి పశుసమృద్ధి జరుగుతుందని వాటి ఉత్పత్తి సామర్థ్యం సైతం రెట్టింపు అవుతుందని అన్నారు. పశువుల యాజమాన్యం అనేది ఎలా ఉండాలి అనే అంశంపై గురువారం పశుసంవర్ధక క్షేత్ర స్థాయి సిబ్బందికి మరియు పశుపోషకులకు అయన సూచనలు జారీ చేశారు. పశుపోషకులు క్షేత్ర స్థాయి సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఈ విషయంలో పశుసంవర్ధక క్షేత్ర స్థాయి సిబ్బంది ఎల్లవేళలా జారీ చేసే సూచనలు పాటించి మేలైన పశువుల యాజమాన్యం సాధించాలని ఆయన తెలిపారు. శువులకు పరిశుభ్రమైన నీటి తొ÷-టటెలలో చల్లని తాజా అయిన మంచినీరు ఉదయం తెల్లవారుజామునే అందేవిధంగా జాగ్రత్తలు పాటించి పనిచేయాలని పశుపోషకులకు సూచించారు. ÷ామూహిక నీటి తొ÷-టటెలను ఏర్పాటు చేయాలి. ఈ అంశాన్ని పంచాయతీరాజ్ సిబ్బందికి తెలపాలన్నారు. ఎక్కువుగా పశువులు సంచరించే ప్రదేశాలను గుర్తించి అక్కడ నీటి తొ÷-టటెలు ప్రణాళిక ప్రకారం పెట్టాలన్నారు. పశువుల యాజమాన్యంలో పంచాయతీ గ్రామీణ నీటిపారుదల శాఖలు సూర్యోదయం ముందుగా మరియు సూర్యోదయం తదుపరి మాత్రమే పశువుల నుండి పాల సేకరణ జరపాలి. ఉష్ణోగ్రత అప్పుడు తక్కువగా ఉండడం వలన పశువులు ఎక్కువ ఒత్తిడికి లోనుకాకుండా పాలను ఎక్కువ ఇస్తాయని చెప్పారు. అధిక వేడి నుండి రక్షించుకొనుటకు షెడ్ల చుట్టూ గొనె సంచులను తడిపి అమర్చాలన్నారు. సంచులపై ఆరగా ఆరగా నీటిని



అనుసంధానంతో పని చేయాలన్నారు.నీటి తొట్టెల ఏర్పాటులో స్వచ్ఛంద సేవాసంస్థలు దాతల సహకారం తీసుకుంటే ఎక్కువ మేలు జరుగుతుందని చెప్పారు. శువులకు మేతను చిన్న చిన్న ముక్కలుగా చేసి అందించాలి. ఎండ తక్కువుగా ఉన్నప్పుడు మేతను తినిపించు కోవాలి. పశువుల మేత యాజమాన్యం పాటించడం వలన పశువుల్లో జీర్ణశక్తి అభివృద్ధి జరిగి రోగనిరోధకం పశువులు సాధిస్తాయని అప్పుడు ఎక్కువ ఉత్పత్తులు పశువుల ద్వారా పొందవచ్చన్నారు. మేతలో ఖనిజాలు లవణాల మిశ్రమాలు ఎక్కువుగా ఉండాలన్నారు. అంటే 30 నుండి 50 గ్రాములు ఉండేలా చూడాలన్నారు. పశువులను ఉదయం సాయంత్రం వేళల్లో మాత్రమే వదలాలన్నారు. పశువులు షెడ్డులకు వచ్చిన తదుపరి చల్లని వాతావరణంలో పరిశుభ్రమైన నీటిని పొందేలా చూడాలన్నారు. పశువుల షెడ్డులు తూర్పు పడమరల దిశగా నిర్మించాలి. గేదెల పాకల పైకప్పు అనేది తరుచూ నీటితో తడుపుతూ పశువులు అధిక ఉష్ణోగ్రతలకు లోను కాకుండా చూడాలి. సంకరజాతి పశువుల షెడ్డులలో తప్పనిసరిగా స్ప్రింకలేర్స్ ఫ్యాన్ లు అమర్చుకోవాలి. చల్లాలన్నారు. పశువుల రవాణా చల్లని వేళల్లో మాత్రమే జరపాలి. పశువులకు ప్రతీ 6 గంటలకు ఒకసారి త్రాగునీరు మేతను తప్పకుండా అందించాలి. పశువులు వేగంగా శ్వాస తీసుకోవడం నోటి నుండి చొంగ వేయడం ఆహారంపై ఆసక్తి కోల్పోవడం నిస్సత్తువుగా కనపడడం నీరు అధికంగా త్రాగడం వంటి లక్షణాలు కనిపిస్తే అధిక ఉష్ణోగ్రత ఒత్తిడి లక్షణాలుగా పరిగణించాలని పశుపోషకులకు అయన సూచించారు. ఇటువంటి లక్షణాలు కనపడిన వెంటనే పశువులను పోషకులు చల్లని నీటితో తడిపి తమ గ్రామం లోని పశువైద్యులను సంప్రదించాలన్నారు. సంచార పశుఆరోగ్య సేవల వాహనాలను అత్యవసర సమయంలో తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వేసవిలో పశువుల యాజమాన్యంపై తీసుకునే జాగ్రత్తలను తప్పకుండా పశుసంవర్ధక శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది పశుపోషకులకు క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపి ప్రత్యేక పర్యవేక్షణ చేసి తెలపాలని ఈ సందర్భంగా నాయుడు కోరారు.

# ప్రైవేటీకరణ కుట్రల నుంచి బటయపడని స్టీల్ ప్లాంట్

### నగరంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నిరసన

**విశాఖపట్టణం**

ప్రభుత్వ రంగంలోని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కపట ప్రేమ చూపిస్తున్నాయని, ప్రైవేట్ రంగం పట్ల ప్రేమ చూపిస్తూ, ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని విశాఖ ఉక్కు పరిరక్షణ కార్మిక,ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు, ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి. ఆదినారాయణ, ఐఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు మంత్రి రాజశేఖర్ ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలంటూ, జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్ష శిబిరం ఏర్పాటు చేసి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెఏసి ఆధ్వర్యంలో విశాఖ నగరంలో కార్మిక ప్రజా సంఘాలు వందలాది మందితో ర్యాలీ నిర్వహించారు. డిఆర్ఎం కార్యాలయం నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు లేవన్నారు. జి ఎస్ టి రాయితీలు లేవన్నారు. వాటర్ రాయితీ లేదన్నారు. స్టీల్ ప్లాంట్ లో తొమ్మిది వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, స్టీల్ ప్లాంట్ పై సుమారు రెండు లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. అనేక దశాబ్దాల పాటు లాభాలలో నడిచిన స్టీల్‌ను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐదేళ్ల క్రితం నిర్ణయించిందన్నారు. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, విశాఖ నగరంలోనూ, రాష్ట్రంలోనూ, కార్మికులు ప్రజలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారని చెప్పారు. ఇదే సందర్భంలో అనకాపల్లి జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఆర్ సి ఎల్ మెటల్ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రా మెటీరియల్ గ్యారెంటీ ఇచ్చాయన్నారు. ల్యాండ్ రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ చెల్లించిన అవసరం లేదన్నారు. 10 సంవత్సరాల వరకు వాటర్ పై పన్ను లేదన్నారు. 15 సంవత్సరాల పాటు పూర్తి రాయితీ ఎలక్ట్రిసిటీ కల్పిస్తున్నారు. 2.9 కిలోమీటర్ల వరకు క్యాపిటల్ పోర్టు నిర్మాణానికి అనుమతి ఇచ్చారన్నారు. ప్రైవేటు మిట్టల్ పై ఉన్న ప్రేమ, ప్రభుత్వ రంగం విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరి మార్చుకొని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ టియు జాతీయ అధ్యక్షుడు ఎన్. కనకరావు, సిపిఎం మాజీ ఫ్లోర్ లీడర్ బి.గంగా రావు, సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్, అధ్యక్షులు కె.ఎం శ్రీనివాస్,ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె అచ్యుత్ రావు, రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ,స్టీల్ ఎ÷-లాంట్ సిఐటియు యూనియన్ నాయకులు అయోధ్య రామ్,ఎన్.రామస్వామి,ఐఎన్ టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నాగభూషణం,ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు,వైఎస్ఆర్ టియుసి యూనియన్ నాయకులు, మాజీ కార్పొరేటర్ పి.వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి మా సంపూర్ణ మద్దతు

### కాలేశ్వరం ప్రాజెక్టుకు పైసా ఇవ్వకున్నా కట్టాం

### తెలంగాణకు 12 ఏళ్లుగా సాయం చేయని కేంద్రం

### రాజ్యసభలో వద్దిరాజు, కెఆర్ సురేశ్ రెడ్డి

**న్యూఢిల్లీ**

రాజధాని అమరావతికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆ పార్టీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. అమరావతి బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాలేశ్వరం అని అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు రుణాలతో కాలేశ్వరం కట్టామని వివరించారు. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా కాలేశ్వరం నిర్మించామని చెప్పుకొచ్చారు. కాలేశ్వరంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలన్నారు. విభజన హామీలను కేంద్రం నెరవేర్చలేదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి మాట్లాడుతూ.. అమరావతికి గతంలోనే కేసీఆర్ మద్దతు తెలిపారన్నారు. అమరుల త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే తెలంగాణను నెంబర్‌వన్‌గా నిలబెట్టామన్నారు. ప్రాంతాల వారీగా వేరైనా అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారని వెల్లడించారు. కనీసం చర్చ లేకుండా 7 మండలాలను ఏపీలో కలిపారని.. విభజన తీరుపై బీజేపీ తరచూ విమర్శలు చేస్తోందని అన్నారు. తల్లిని చంపి బిడ్డను తీశారన్నట్లు మాట్లాడారని సురేశ్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. కాలేశ్వరం అంటే ఒక డ్యాం.. ప్రాజెక్ట్ మాత్రమే కాదని ఎంపీ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాలేశ్వరం అని తెలిపారు. పైసా ఇవ్వకపోయినా కాలేశ్వరం కట్టామన్నారు. అయినా కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ రూ.లక్ష కోట్లు పోయాయని మాట్లాడారని చెప్పారు. సీఆర్ పాటిల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని.. తెలంగాణ ప్రజలకు కేంద్ర మంత్రి పాటిల్ క్షమాపణ చెప్పాలని ఎంపీ సురేశ్ రెడ్డి డిమాండ్ చేశారు. కాళేశ్వరంలో కూలిన రెండు పిల్లర్లను 300 కోట్లతో బాగు చేయవచ్చన్నారు. కేసీఆర్ చేసిన పోరాటం వల్లే తెలంగాణ సాకారమైందని సురేశ్‌రెడ్డి అన్నారు. ప్రాంతాలుగా వేరవుదాం.. అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారు. ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు చర్చ జరగలేదు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అనేక సార్లు అన్నారు. ఏపీ విభజన బిల్లును పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదు. కేంద్రం సహకరించకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందుతోంది. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**న్యూస్ వార్ చౌటుప్పల్:**

కాంగ్రెస్ ప్రభుత్వంవల్లనే నిరుపేదల సొంతింటి కల సాకారం అవుతుందని ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. గ్రామంలోని బోనకుర్తి సునీత-హరికృష్ణల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హజరై ఇంటిని ప్రారంభించిన అనంతరం. సర్పంచ్ జువ్వి నర్సింహ్మా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతోఎంతో మంది పేదలు సొంత ఇంటి కల నెరవేర్చుకున్నారని అన్నారు. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరి కార్యక్రమం ప్రారంభమవుతుందని, గ్రామంలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పక్కీరు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి శ్రీనువాస్, ఐతరాజు లింగస్వామి శారద, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ కొండల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లబోతు నారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ లు బత్తుల శ్రీహరి, కొంతం బుచ్చిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఊదరి శంకర్, ఊదరి నర్సింహ, డాకొజీ సతీష్ వల్లబోతు నరేష్, సురేష్, జంగం సందీప్ బత్తుల వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో బొట్లా దుర్గావరప్రసాదుకు పీహెచ్.డీ.

**హైదరాబాద్**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి దుర్గావరప్రసాదు బొట్ల డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ట్రయాజోలో/ఆక్సాడియాజోలో-లింక్డ్ హైబ్రిడ్ హెటెరోసైక్లిక్ స్కాఫోల్డ్ ల రూపకల్పన, సంశ్లేషణ, జీవసంబంధమైన మూల్యాంకనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ కొప్పుల శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ పరిశోధన సంభావ్య క్యాన్సర్ నిరోధక, యాంటీ బాక్టీరియల్ అనువర్తనాలతో నూతన హెటెరో సైక్లిక్ సమ్మేళనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనంలో పిరిమిడిన్లు, థియాజోల్స్, ట్రయాజోల్స్, ఆక్సాడియాజోల్స్ వంటి ఔషధపరంగా ముఖ్యమైన నిర్మాణాలను కలిగి ఉన్న అనేక హైబ్రిడ్ హెటెరోసైక్లిక్ అణువుల సంశ్లేషణ, జీవ మూల్యాంకనం ఉన్నాయన్నారు. ఈ అధ్యయనం రొమ్ము (ఎంసీఎఫ్-7), ఊపిరితిత్తుల (ఏ-549) క్యాన్సర్ కణ తంతువులకు వ్యతిరేకంగా ఆశాజనకమైన ఇన్-విట్రో క్యాన్సర్ వ్యతిరేక చర్యను ప్రదర్శించే కొత్త సమ్మేళనాల అభివృద్ధికి దారితీసిందని, కొన్ని ప్రామాణిక మందులతో పోలిస్తే మెరుగైన సైటోటాక్సిసిటీని చూపించినట్టు తెలిపారు. ఈ పరిశోధన మానవ వ్యాధికారక బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా బలమైన యాంటీ బాక్టీరియల్, బయోఫిల్మ్- నిరోధక లక్షణాలతో కూడిన సమ్మేళనాలను, సాల్మొనెలా టైఫిమురియం, ఎస్చెరిచియా కోలికి వ్యతిరేకంగా గుర్తించదగిన కార్యకలాపాలను కూడా గుర్తించినట్టు వివరించారు. క్యాన్సర్ నిరోధక, యాంటీ బాక్టీరియల్ ఔషధ ఆవిష్కరణలో చికిత్సా ఏజెంట్లుగా మరింత అభివృద్ధి చెందడానికి కొత్తగా సంశ్లేషణ చేసిన హైబ్రిడ్ హెటెరో సైక్లిక్ స్కాఫోల్డ్ ల సామర్థ్యాన్ని ఈ పరిశోధనలు ఎలుగెత్తి చాటాయన్నారు. డాక్టర్ బొట్లా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# అట్టహాసంగా శ్రీరాం ఫుడ్స్ ప్రారంభం...హాజరైన ప్రముఖులు

మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన ప శ్రీరామ్ బేకరీ ఫౌండర్ కట్కూరి సుధా విజయ్ కుమార్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో హైదరాబాద్ చర్లపల్లిలో నెలకొల్పిన శ్రీరామ్ బేకరీ ఫుడ్ స్వీట్ ను శుక్రవారం మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ రామ్మోహన్ లు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబంలో పుట్టిన విజయకుమార్ రెడ్డి హైదరాబాద్ నగరంలో శ్రీరామ్ బేకరీ ఫౌండర్ గా వ్యాపారంలో రాణించడం అభినందనీయమన్నారు. సందర్భంగా విజయ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే, కార్పోరేటర్లు, నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మల్లాపురం మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, నాయకులు గిరెడ్డి ముకుంద రెడ్డి, సీనియర్ న్యాయవాది నగర ప్రసాద్,



రాజాపేట మాజీ వైస్ ఎంపీపీ రాపోలు రేణుక రామిరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి రాపోలు కవితా తిరుపతిరెడ్డి, బిజెపి మండల నాయకులు గిరెడ్డి జితేందర్ రెడ్డి, గిరెడ్డి దామోదర్ రెడ్డి, కట్కూరి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతోపాటు సాంపప్రదాయాలను అందించాలి

## సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్




విద్యార్థులకు విద్యతో పాటు మన సాంస్కృతి, సాంప్రదాయాలను అందించాలని పాఠశాల స్థాయిలోనే అందించాలని డిఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ సిఐ వెంకటయ్య అన్నారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో నారాయణ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థి దశ నుండే వారికి సన్మార్గంతో పాటు విద్యలో రాణించేలా చూడాలన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండే సక్రమమైన మార్గంలో మంచి విద్యను అభ్యసించడంతో రానున్న రోజుల్లో ఉన్నతమైన స్థానాలను అధిరోహిస్తారని తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుండే నైతిక విలువలు, క్రమశిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్ లను అందజేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏజీఎం గుత్తికొండ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్వేత, అకాడమిక్ ఏడిలు నాగరాజు, వెంకన్న, వైస్ ప్రిన్సిపల్స్ గీత, వైష్ణవి, కోఆర్డినేటర్స్ సభ, మహేశ్వరి, ఏవోలు రహీముద్దీన్, శంకర్, ఉపాధ్యాయులు ఇటుకల సైదులు, రవీందర్, ప్రభాకర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

ప్రేమ కరుణ సహనంతో సర్వం సుసాధ్యం చేయవచ్చుని నిరూపించిన ఏకైక వ్యక్తి యేసు ప్రభువు అని సూర్యాపేట ఆర్సీఎం చర్చ్ ఫాదర్ రెవరెండ్ కస్పారెడ్డి పేర్కొన్నారు. పరిశుద్ధ శుక్రవారం (గుడ్ ఫ్రైడే) సందర్భంగా శుక్రవారం నిర్మల చర్చి ఆధ్వర్యంలో సిలువ దారి ఏసుక్రీస్తు చివరి రోజులను నాటక రూపంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని నిర్మల చర్చ వద్ద ప్రారంభమైన పరిశుద్ధ సిలువ మార్గం కార్యక్రమం అంబేద్కర్ బొమ్మ, శంకర్ విలాస్, గాంధీ బొమ్మ, ఆకారపు సుదర్శన్ బొమ్మ నుండి నిర్మల ఆసుపత్రిలోని కల్వరికొండ వరకు నిర్వహించారు. యేసుక్రీస్తు మరణానికి సంబంధించిన 14 గుర్తులను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం కస్పారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళిని పాపముల నుండి విముక్తులు చేసేందుకు క్రీస్తు ప్రభువు సిలువపై మరణం పొందాడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పాపాల నుండి విముక్తులు కావాలని సూచించారు. ఏసుప్రభువు కల్మషం లేకుండా జీవించి శారీరకంగా మరణించినా తిరిగి పునరుత్థానుడయ్యారని తెలిపారు. ప్రజలు యేసు ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ తోటి వారి పట్ల ప్రేమానురాగాలను కలిగి, క్షమాగుణం ఆప్యాయత అనురాగాలను కలిగి ఉండాలన్నారు. చెడు వ్యసనాలను త్యజించి ప్రభు చూపించిన సన్మార్గం మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. అనంతరం సాయంత్రం ఆర్.సి.యం చర్చిలో సిలువ ముద్దు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇతర ఫాదర్ లు, నిర్మల సిస్టర్స్, ఏ వి యం సిస్టర్స్, కాన్సిల్ మెంబెర్స్ ముక్కలా మర్రెడ్డి, వల్లమల్ల బాలాస్వామి, పిండిగ అజయ్, నాగటి ఏసుదాసు, బంధ శ్యాంసన్, పట్టేటి బాలశౌరి, పాండు రంగీ బాలరాజు, గోపికిరణ్, కతోలిక విశ్వాసులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,